నేడు బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

కురవి, ఫిబ్రవరి 12: కురవి మండల కేంద్రంలోని ఓం ఫంక్షన్‌హాల్‌లో గురువారం బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు తోట లాలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన కోరారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

పోలీస్ స్టేషన్‌లో మున్నూరుకాపులు

కేసముద్రం, ఫిబ్రవరి 12 : శాంతియుత పద్ధతిలో నిరసన తెలపడానికి వెళ్తున్న మున్నూరుకాపు కులస్తులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి చందా గోపి అన్నారు. కుల గణనలో మున్నూరుకాపులు తక్కువగా ఉన్నట్లు చూపించడాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముట్టడికి తలపెట్టిన కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు బుధవారం తెల్లవారుజామున మున్నూరుకాపు కులస్తులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా గోపీ మాట్లాడుతూ బీసీలకు పదవులు, ఉద్యోగాలు రాకుండా అణుగదొక్కడానికే ప్రభుత్వం బీసీల సంఖ్యను తక్కువ చేసిందని ఆరోపించారు. అరెస్టు అయిన వారిలో శింగంశెట్టి ఏకాంతం, ముత్యాల శివకుమార్, తోట నాగన్న, పాల శ్రీనివాస్, సుందర వెంకన్న, పిన్ని రాము, లక్కాకుల సత్యనారాయణ ఉన్నారు.

సీపీఎంకు గిరిజన నేతల రాజీనామా

సమావేశంలో అభివాదం చేస్తున్న గిరిజన నాయకులు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 12 : సీపీఎం ప్రాథమిక సభ్యత్వానికి గిరిజన నేతలు మాలోత్ శాంతి కుమార్ నాయక్, కేలోత్ సాయి కుమార్, గుగులోత్ సూర్యప్రకాశ్ రాజీనామా చేశారు. బుధవారం అనంతారం గుడి సమీపంలోవారు విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని కొంత మంది సీపీఎం నాయకులు పార్టీలోని గిరిజన నాయకులపై నియంతృత్వం ధోరణి అవలంభిస్తున్నారని ఆరోపించారు. పార్టీలో సామాజిక న్యాయం లేకుండా గిరిజన నేతలపై వివక్ష చూపుతున్నారని, అందుకే మూకుమ్మడిగా రాజీనామా చేసినట్లు తెలిపారు. పార్టీ మహాసభలో ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్న లంబాడీ బిడ్డలను అవమానపరిచి, ఇబ్బంది పెడుతున్నారని, వెంటనే జిల్లా పార్టీ నాయకత్వం విధానం, లోపాలపై జాతీయ, రాష్ట్ర నాయకులు సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు.

విద్యుదాఘాతంతో గీత కార్మికుడి మృతి

వెంకన్న(ఫైల్)

పెద్దవంగర, ఫిబ్రవరి 12 : మక్కజొన్న పంటకు ఏర్పాటు చేసిన విద్యుత్ వైరు తాకి షాక్‌తో గీత కార్మికుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నవంగర గ్రామానికి చెందిన అనపురం వెంకన్న(48) వృత్తిలో భాగంగా ఉదయం తాటి నీర తీసేందుకు వెళ్లాడు. అయితే, గ్రామ శివారులో ఓ కౌలు రైతు మక్కజొన్న పంటకు రక్షణగా విద్యుత్ వైరు ఏర్పాటు చేయగా ప్రమాదవశాత్తు వాటిని తాకి వెంకన్న అక్కడికక్కడే మృతిచెందాడు. తాటివనం వెళ్లిన తండ్రి ఇంకా రాకపోవడంతో మృతుడి కుమారులు చుట్టుపక్కల గాలించినా సమాచారం తెలియలేదు. మక్కజొన్న పంట వద్ద కరెంటు షాక్‌తో మృతిచెందినట్లు స్థానికులు చెప్పగా అక్కడికి వెళ్లారు. అప్పటికే మృతదేహాన్ని కౌలు రైతు కుటుంబసభ్యులు బయటికి తీసుకురావడంతో బాధిత కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. ఉదయం జరిగిన ఘటనపై పోలీసులకు సమాచారం ఇచ్చినా రాత్రి అయిందని స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎస్సై క్రాంతి కిరణ్ ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఎలాంటి స్పందన లేదు. ఘటనా స్థలానికి మాత్రం పోలీసులు చేరుకున్నారు.

చేపల వేటకు వెళ్లి మరొకరు..

నర్సింహులపేట, ఫిబ్రవరి 12 : చేపల వేటకు వెళ్లిన వ్యక్తి విద్యుదాఘాతంతో మృతి చెందిన ఘటన బుధవారం రామన్నగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై మాలోత్ సురేశ్ కథనం ప్రకారం.. వాన కాలంలో భారీ వర్షాల కారణంగా ముంగిమడుగు శివారు వెంకమ్మ చెరువు కట్ట తెగిపోగా, కట్ట కింద గుంతల్లో నీరు నిలిచిపోయింది. అందులో గ్రామానికి చెందిన దుండి ఉప్పలయ్య (48) విద్యుత్ వైరుతో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రానికి తరలించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

WANTED

★ Wanted PRO's / Agents for MBBS, B.Tech Abroad Admissions. Contact Immediately Cell: 8121554649
NTW-326594

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

GOLD FINANCE

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565


గంగారం : పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి

తొర్రూరు : బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్

స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

గంగారం, ఫిబ్రవరి 12 : మోసపూరిత హామీలతో గెలిచిన కాంగ్రెస్‌కు రానున్న స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి, బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ జడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని కోమట్లగూడెం గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బడే నాగజ్యోతి హాజరుకాగా, పార్టీ కార్యకర్తలు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కోదండరామాలయంలో ప్రత్యేక పూజలు చేసి, పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. రానున్న స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని, దానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేస్తూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. కాంగ్రెస్ బోగస్, మోసపూరిత ఆరు గ్యారెంటీల హామీలు ఇచ్చినప్పటికీ ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం నర్సుగూడెం గ్రామం నుంచి కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు ఆపార్టీలు వీడి బీఎర్ఎస్‌లో చేరడంతో వారికి బడే నాగజ్యోతి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కొత్తగూడ మండల అధ్యక్షుడు వేణు, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఈసం సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, నాయకులు జెజ్జరి సమ్మక్క(శారద), కల్తి కమల, జనగాం రవి, మాజీ సర్పంచ్‌లు గొగ్గల లక్ష్మయ్య సుగుణ, ఈసం సారయ్య పాల్గొన్నారు.

తొర్రూరు మండలంలో..

తొర్రూరు : మండలంలోని గుర్తూరు, అమ్మపురం, ఖానాపురం, జీకే తండా, కోమనపల్లి, చింతలపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, నాయకుడు పొనుగంటి సోమేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మండల ప్రధాన కార్యదర్శి నలమాస, పీఏసీఎస్ డైరెక్టర్ మెరుగు ప్రకాశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ సింగారం కుమార్, జిల్లా నాయకులు గుద్దేటి మల్లయ్య, మాజీ ఎంపీటీసీ మెరుగు మాధవి, గ్రామ అధ్యక్షుడు ఈదురు వెంకన్న, సీనియర్ నాయకులు సింగారం శ్రీనివాస్, తమ్మెర వీరభద్రరావు, కడెం యాకయ్య, ముద్దం వీరారెడ్డి, కడారి జయసింహారెడ్డి, కొత్తూరు రమేశ్, మాచర్ల వీరేశ్, మందుల రవీందర్‌రెడ్డి, ముడుపుల వెంకటరెడ్డి, మయూరి వెంకన్న, మార్క శ్రీనివాస్, చీకటి సోమయ్య, అబ్దుల్లా, ఈదునూరి రామచంద్రు, బచ్చలి వెంకన్న, దొవొక సైదులు, గూడెల్లి ఎల్లయ్య, గుంటుక వెంకటేశ్, గట్టు నవీన్ పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడి
ఏడుగురిపై కేసు నమోదు

డోర్నకల్, ఫిబ్రవరి12 : పేకాట స్థావరాలపై పోలీసులు దాడిచేసి, ఏడుగురిపై కేసు నమోదు చేశారు. ఎస్సై ఉమ కథనం ప్రకారం.. మండలంలోని గాజుతండాలో పేకాడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సీఐ రాజేశ్ ఆదేశానుసారం బుధవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాడుతున్న వస్రాం, లక్ష్మణ్, నరేశ్, కుమార్, రాజు, లక్‌పతి, లచ్చీరాం నుంచి రూ.1,370 నగదును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు. దాడుల్లో సిబ్బంది మంగీలాల్, సైదులు, శ్రావణ్ పాల్గొన్నారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మరిపెడ, ఫిబ్రవరి 12 : ఎలాంటి అనుమతులు లేకుండా పాలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పోలీసులు మరిపెడ శివారులో బుధవారం పట్టుకున్నారు. తాళ్ల ఊకల్, వెంకంపాడు, బాలీని ధర్మారం, ఆనకట్ట తండాకు చెందిన ట్రాక్టర్లలను పట్టుకుని కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై సతీశ్ తెలిపారు.

ఇద్దరు టీచర్లకు ఒకరోజు వేతనం కట్

నర్సింహులపేట, ఫిబ్రవరి 12 : మండలంలోని పస్రంతండా పాఠశాలలో సమయ పాలన పాటించని ఇద్దరు ఉపాధ్యాయులకు ఒక రోజు వేతనం నిలిపివేసినట్లు బుధవారం ఎంఈవో రామ్మోహన్ రావు తెలిపారు. ఇద్దరు ఉపాధ్యాయులు ఉదయం సమయపాలన పాటించకపోవడంతో విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసు జారీ చేసి, ఒకరోజు వేతనం నిలిపివేసినట్లు పేర్కొన్నారు.

రైతులకు విద్యుత్ మోటర్లు అప్పగింత

రైతులకు మోటర్లు అప్పగిస్తున్న పోలీసులు

డోర్నకల్, ఫిబ్రవరి 12 : చోరీకి గురైన మోటార్లను పోలీసులు తిరిగి రైతులకు అప్పగించారు. ముల్కలపల్లి గ్రామానికి చెందిన చాగర్ల ముడి శ్రీనివాస్, చెవుల గంగయ్య విద్యుత్ మోటర్లు సెప్టెంబర్ నెలలో చోరీకి గురికాగా, పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం విద్యుత్ మోటర్ల పోలీసులు పట్టుకుని రైతులకు తిరిగి అప్పగించారు.

మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కొత్తపల్లి రవి

నెల్లికుదురు, ఫిబ్రవరి 12 : మిర్చి రైతులకు కన్నీరు మిగిల్చింది కాంగ్రెస్ సర్కారేనని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మండలంలోని ఆలేరు గ్రామంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్చి పంట క్వింటాకు గతంలో రూ. 23 వేలు ఉండేదని, ప్రస్తుతం కేవలం రూ.13 వేలు మాత్రమే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాలతో రైతులు యుద్ధం చేస్తూ పంట పండించిన తర్వాత పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందన్నారు. కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి రైతుల కష్టాలు పట్టవా? అని ఎద్దేవా చేశారు. మిర్చి పంటకు తక్షణమే ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ప్రకటించాలన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులు రైతులను ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు ముంజంపల్లి వీరన్న, ఈర్ల వెంకన్న, కావటి రమేశ్, సుధాకర్, ప్రభాకర్, యాకుబ్, కొమురయ్య, యాకయ్య పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ వద్ద మాట్లాడుతున్న సీఐ సర్వయ్య

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 12 : ఎవరైన ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ సర్వయ్య హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని జంగిలికొండ క్రాస్ రోడ్డు వద్ద చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చెక్ పోస్ట్‌లో రోజు పోలీసులతో పాటు రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఉంటారని, అనుమతి లేకుండా ఇసుకను తరలించిన వారిపై వెంటనే చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు దీపిక, సతీశ్, నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవుగా ప్రకటించాలి

గూడూరు/కొత్తగూడ, ఫిబ్రవరి 12 : సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఈ నెల 15న రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఎన్టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్ననాయక్ కోరారు. బుధవారం సేవాలాల్ జయంతి ఆహ్వాన పత్రాలను అధికారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి మేధావులు, విద్యార్థులు, గిరిజనులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో టీబీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భూక్యా సురేశ్‌నాయక్, నాయకులు భాస్కర్, రాజేందర్, తరుణ్, ప్రశాంత్ పాల్గొన్నారు. అలాగే, కొత్తగూడ మండల కేంద్రంలో ఈ నెల 21న సేవాలాల్ జయంతి నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ నాయకుడు బానోత్ నెహ్రూ తెలిపారు. ఈ మేరకు అధికారికంగా నిర్వహించాలని కోరుతూ ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మండలకేంద్రంలోని ఇల్లంద రహదారిలో ఉన్న సేవాలాల్ మహరాజ్ సెంటర్ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో రావోజీనాయక్, హరిలాల్, నాయక రూప్లానాయక్, రవినాయక్, రాజన్న, పరమేశ్, రమేశ్, సంతోష్, యాకస్వామి, సురేశ్, గోపీచంద్, నరేశ్, అశోక్, మహేందర్, సుమన్ పాల్గొన్నారు.

'ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు'

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 12 : మీ సేవ కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారి అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మీసేవ సెంటర్ల నిర్వాహకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా సమావేశాలు నిర్వహిస్తూ మీ సేవలో వచ్చే టెక్నికల్, సర్వీస్‌ల సమస్యలను గుర్తించి, చర్చించాలన్నారు. పింఛన్‌కు సంబంధించి సర్వీస్‌ల సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో రఘుపతి, రాకేశ్, ప్రశాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నెంబర్ల జారీపై విచారణ జరిపించాలి

కేసముద్రం , ఫిబ్రవరి 12 : కేసముద్రం విలేజ్ పంచాయతీ పరిధిలో ఇటీవల జారీ చేసిన ఇంటి నెంబర్లపై విచారణ జరిపించాలని ఎంసీపీ ఐయూ మండల కన్వీనర్ మర్రిపల్లి మొగిలి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేసముద్రం విలేజీ మున్సిపాలిటీ మారుతుందనే సమాచారం మేరకు కొంత మంది అధికారులు మామూళ్లకు తలొగ్గి ఇల్లు నిర్మించకుండానే ఇంటి నెంబర్లు జారీ చేశారని ఆరోపించారు. విచారణ చేసి, అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కస్తూర్బాలో విద్యార్థినుల కష్టాలు

- సరిపడా లేని టాయిలెట్స్
- 265 మందికి ఆరు బాత్‌రూంలు, ఎనిమిది మరుగుదొడ్లు
- రోజూ ఉదయం తప్పని తిప్పలు

బయ్యారంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, (ఇన్‌సెట్‌లో) విద్యాలయం ఆవరణలో నిలిచిన మురుగు నీరు

బయ్యారం ఫిబ్రవరి 12 : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థినులు సరిపడా టాయిలెట్స్ లేక త్రీవ అవస్థలు పడుతున్నారు. విద్యాలయంలో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు 265 మంది విద్యార్థినులు ఉండగా వారి కోసం కేవలం ఎనిమివది మరుగుదొడ్లు, ఆరో బాత్‌రూంలు మాత్రమే ఉన్నాయి. ఉదయాన్నే లేచిన విద్యార్థినులు బహిర్భూమికి వెళ్లాలంటే సరిపడా టాయిలెట్స్ లేక నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. ఒకరు వెళ్లి వచ్చిన తర్వాత మరొకరు వెళ్తూ క్యూలో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అత్యవసరంగా వెళ్లాల్సిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా విద్యార్థినులు స్నానం చేసేందుకు కూడా సరిపడా బాత్‌రూంలు లేవు. దీన్ని అధిగమించేందుకు టీచర్లు తరగతుల వారీగా స్నానం కోసం టైం కేటాయించి, విద్యార్థినులను త్వరగా నిద్రలేపుతున్నారు. అయినప్పటికీ టైం సరిపోక కొందరు ఉదయం, కొందరు సాయంత్రం స్నానాలు చేయాల్సి వస్తోంది. విద్యార్థినులను చూసేందుకు వచ్చిన తల్లిదండ్రుల వద్ద తాము పడుతున్న ఇబ్బందిని చెబుతుండడంతో తల్లిదండ్రులు సైతం పిల్లల పరిస్థితికి ఆవేదన చెందుతున్నారు. సరైన సౌకర్యాలు లేక పోవడంతో విద్యార్థినులు ఒత్తిడికి గురై చదువుపై సరిగ్గా దృష్టి పెట్టలేక పోతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. అంతేకాకుండా కిచన్ నుండి వచ్చే వృథా నీరు కోసం డ్రైనేజీ లేక పోవడంతో పాఠశాల ఆవరణలోని నీరు నిలిచి, పరిసరాలు ఆపరిశుభ్రంగా మారుతున్నాయి. అలాగే, పాఠశాల బయటికి వెళ్లిన వృథా నీటికి సోప్ ఫీట్ లేక పోవడంతో విద్యాలయం ఎదుటే నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో విద్యార్థినులు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. అయితే విద్యాలయంలో మరుగుదొడ్ల సమస్యపై సిబ్బంది పలుమార్లు ఉన్నతాధికారులకు తెలిపినా సమస్య పరిష్కారం కావడం లేదు. ఈ విషయంపై కేబీవీబీజీఎస్‌వో నీలిమను వివరణ కోరగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే పరిష్కారం అవుతుందని తెలిపారు.

జేఈఈ మెయిన్స్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

శివకుమార్ వశిష్ట్

తొర్రూరు/మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 12 : తొర్రూరు మండల పరిధిలోని హరిపిరాల గ్రామానికి చెందిన రాయిపెల్లి యాకయ్య-విజయమ్మ దంపతుల కుమారుడు శివకుమార్ ఇటీవల నిర్వహించిన జేఈఈ మెయిన్స్‌లో 99.17శాతం మార్కులు సాధించి, మెయిన్స్‌కి సెలక్ట్ అయినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఈ మేరకు శివకుమార్‌ను ఎంఈవో మహంకాళి బుచ్చయ్య, ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే, మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఉమ్మగాని మధు, కృష్ణవేణి దంపతుల కుమారుడు విశిష్ట్ కూడా 98.14 శాతం మార్కులతో జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబరిచాడు. ఈ మేరకు వశిష్ట్‌ను ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్, పట్టణవాసులు, కుటుంబసభ్యులు అభినందించారు.

నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

ఎస్సారెస్పీ నీటి ప్రవాహం పరిశీలన

పెద్దవంగర, ఫిబ్రవరి12 : మండలంలోని వడ్డెకొత్తపెల్లి పరిధి పాలేరు(బయన్నవాగు)లోని చెక్‌డ్యామ్ వద్ద ఎస్సారెస్పీ నీటి ప్రవాహాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి బుధవారం పరిశీలించారు. రైతులు సాగు నీటి కోసం అధైర్య పడవద్దని, ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని తెలిపారు. నీటి వనరుల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఎన్నికల విధులు మినహాయించాలి'

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 12 : ఆరు నెలల లోపు ఉద్యోగ విరమణ పొందే వారికి స్థానిక సంస్థల ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేశ్ కోరారు. బుధవారం అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారిని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీశైలం, ఉపేందర్, రామలింగా రెడ్డి, బాలాజీ, ప్రకాశ్ పాల్గొన్నారు.

డిజిటల్ బోర్డులతో బోధించాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 12 : ప్రభుత్వ పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా డిజిటల్ బోర్డులను వినియోగిస్తూ బోధించాలని డీఈవో రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో యుడైస్ ప్లస్, ఆధార్ వెలిడేషన్, ఐఎఫ్‌బీ ప్యానెల్స్, డిజిటల్ బోర్డ్‌లకు సంబంధించిన అంశాలపై ఎంఈవోలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లకు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో మహాంకాళీ బుచ్చయ్య, పూర్ణచందర్, చంద్రశేఖర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : గద్దెల వద్ద పూజలు చేస్తున్న పూజారులు

ప్రారంభమైన మినీ జాతర

గూడూరు/డోర్నకల్, ఫిబ్రవరి 12 : గూడూరు మండలంలోని మచ్చర్ల అప్పరాజుపల్లి గ్రామాల మధ్య అటవీప్రాంతంలో వట్టివాగు వద్ద వెలిసిన సమ్మక్క, సారలమ్మ మినీ జాతర బుధవారం ప్రారంభమైంది. నాలుగురోజుల పాటు జరిగే జాతరను ప్రధాన పూజారి దారం సిద్ధూ ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దెల వద్ద సంప్రదాయకంగా పూజలు చేశారు. అలాగే, డోర్నకల్ మండలం కస్నా తండా క్రాస్ రోడ్డు వద్ద సమ్మక్క, సారక్క ఆలయంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు మాలోత్ నెహ్రూ నాయక్ పూజలు చేశారు. అనంతుల ఉపేందర్, శంకర్, ప్రదీప్ పాల్గొన్నారు.

పెన్నులు, పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

పెన్నులు, ప్యాడ్‌లతో విద్యార్థులు

దంతాలపల్లి, ఫిబ్రవరి 12 : మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన ఉమ్మగాని శ్రీనివాస్, మంజుల దంపతుల పెళ్లిరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం పెన్నులు, పరీక్ష ప్యాడ్‌లు, కిట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఘనంగా స్వయంపా